అన్నారంలో కీచక హోంగార్డ్

- చోద్యం చూస్తున్న పోలీస్ ఉన్నతాధికారులు

తిమ్మాపూర్, ఏప్రిల్ 7: కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం అన్నారం గ్రామంలో పోలీస్ శాఖలో పనిచేసే హోంగార్డ్ కుసుంభ గోవర్ధన్ ఓ వృద్ధునికి చెందిన భూమి కబ్జా చేసిన దారుణాలు వెలుగు చూశాయి. వివరాలిలా ఉన్నాయి .. గ్రామానికి చెందిన పాకాల నరసింహారెడ్డి అనే 90 ఏండ్ల వృద్ధుడికి 842, 843 సర్వే నంబర్లలో 19 ఎకరాల వ్యవసాయ పొలం ఉన్నది. దాని పరిధిని ఆనుకొని కెనాల్ ఉంది. ఆ కెనాల్ చోటు ఉన్న భూమి ప్రభుత్వ రికార్డుల్లో ఇతరుల కింద చూపిస్తుంది. దీన్ని ఆసరాగా చేసుకున్న హోంగార్డ్ గోవర్ధన్ పాకాల నర్సింహారెడ్డి వృద్ధాప్యంలో ఉండడం, కుటుంబ సభ్యులు విదేశాల్లో ఉండడంతో ఆ స్థలాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని ఆ భూమిపై కన్నేశాడు. అందులో భాగంగా పాకాల నరసింహారెడ్డి భూమిని ఆనుకొని ఒక షెడ్డును నిర్మించాడు. ఆ షెడ్డులోనే కుటుంబంతో సహా ఉంటూ దాని చుట్టుపక్కల భూమి అంతా ఎకరం వరకు ఆక్రమించుకున్నాడు. పాకాల నరసింహారెడ్డి వృద్ధాప్యంతో ఆ భూమి వద్దకు వెళ్లలేక గ్రామస్తుల సహాయంతో మానకొండూర్ పోలీసులు పంపించిన హోంగార్డులు కూడా గోవర్ధన్ మిత్రులు కావడంతో ఏమీ చేయలేకపోయారు.

సర్వే అధికారులతో వాగ్వాదం చేస్తున్న హోంగార్డు గోవర్ధన్

తేల్చిన అధికారులు

హోంగార్డ్ సహకరించకున్నా జిల్లా సర్వే అధికారులు డిజిటల్ పరికరాల సహాయంతో ఆ భూమిని మానకొండూర్ పోలీసులకు రెండు నెలల క్రితం ఫిర్యాదు చేయగా వారు కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయకుండా.. ఫిర్యాదుకు రశీదు ఇచ్చి పంపించారు. దీంతో పాకాల నరసింహారెడ్డి బంధువుల సహాయంతో జిల్లా సర్వే అధికారికి దరఖాస్తు పెట్టుకోగా గత వారం అధికారులు వచ్చి ఆ మొత్తం భూమిని సర్వే చేశారు.

సర్వేనూ అడ్డుకుంటూ..

సర్వే చేస్తున్న సమయంలో కూడా సర్వే అధికారులను తాను ఆక్రమించుకున్న భూమిలోకి అడుగుపెట్టనివ్వకుండా అధికారులను, గ్రామస్తులను హోంగార్డు బెదిరించాడు. అంతకుముందే పాకాల నరసింహారెడ్డి తన భూమి సర్వే కోసం పోలీస్ రక్షణ కావాలని దరఖాస్తు పెట్టుకోగా మానకొండూర్ పోలీసులు తూతూ మంత్రంగా ఇద్దరు హోంగార్డ్‌లను పంపించారు. కానీ, జిల్లా అంతటా పోలీస్ ఉన్నతాధికారులకు సేవ చేసిన అనుభవం ఉండడంతో ఆ మానకొండూర్ పోలీసులు పంపించిన హోంగార్డులు కూడా గోవర్ధన్ మిత్రులు కావడంతో ఏమీ చేయలేకపోయారు.

తేల్చిన అధికారులు

హోంగార్డ్ సహకరించకున్నా జిల్లా సర్వే అధికారులు డిజిటల్ పరికరాల సహాయంతో ఆ భూమిని సర్వే చేశారు. హోం గార్డ్ గోవర్ధన్‌కు అక్కడ ప్రభుత్వ రికార్డుల్లో ఎటువంటి భూమి లేదని, ఆయన పేరుపై కానీ, ఆయన కుటుంబసభ్యుల పేరుపై కానీ పట్టా భూమి లేదని తేల్చి చెప్పారు. అయినా, సర్వే చేసిన రోజే కు సుంభ గోవర్ధన్ వెంటనే మళ్లీ ఎక్స్‌కవేటర్ సహాయంతో ఆ భూమిలో గత 25 ఏళ్లుగా సాగు చేస్తున్న 25 మామిడి చెట్లను నరికించి ఇంకొక ఎకరం స్థలాన్ని కబ్జా చేశాడు. ఇవేమీ పట్టని పోలీసులు ఆ హోంగార్డ్‌పై చర్యలు తీసుకోవడానికి వెనుకాడారు. కానీ, అప్పటికే జిల్లా పోలీస్ కమిషనర్‌కు ఎస్పీ అధికారులు ఈ మొత్తం తతంగం గురించి, హోంగార్డ్ అరాచకాల గురించి రెండు రోజుల క్రితమే రిపోర్ట్ ఇచ్చారు. ఆ రిపోర్ట్‌లో కూడా హోంగార్డ్‌పై చర్యలకు సిఫారసు చేశారు. తన వెనకాల పోలీస్ ఉన్నతాధికారులు ఉన్నారని హోంగార్డే గ్రామంలో చెప్పుకునేవాడు. దీంతో మానకొండూర్ పోలీసులు అతనిపై ఏదైనా చర్యలు తీసుకుంటే తమ పోస్టింగులు ఎక్కడ ఊడతాయో అని భయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని హోంగార్డ్ అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

హోంగార్డ్ కుసుంబ గోవర్ధన్ కబ్జా చేసిన భూమి (వృత్తంలో)

ప్రజలకు సేవకుడిలా పని చేస్తా..

- పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుకనవుతా
- ఎన్నికల్లో ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్
- కోతిరాంపూర్‌లో మార్నింగ్ వాక్ కార్నర్ మీటింగ్‌కు హాజరు

కార్పొరేషన్, ఏప్రిల్ 7: ఎన్నికల్లో తనను గెలిపిస్తే పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు సేవకుడిలా పని చేస్తానని, ఇక్కడి సమస్యలపై పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుకనవుతానని బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక 9వ డివిజన్‌లోని కోతిరాంపూర్‌లో మార్నింగ్ వాక్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. స్థానికంగా ఉన్న పోచమ్మ ఆలయంలో ప్రత్యేకంగా పూజలు చేశారు. దీనికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో కలిసి హాజరైన వినోద్‌కుమార్ మాట్లాడుతూ, 2019 ఎన్నికల్లో ఎంపీగా ఓటమి చెందినా కరీంనగర్‌లోనే ఉంటూ ప్రజలకు సేవకుడిలా పని చేస్తున్నానని గుర్తు చేశారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటానన్నారు. కానీ, బండి సంజయ్ ఎంపీగా గెలిచి ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని విమర్శించారు. అలాగే ఏ రోజు కూడా నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని, కేవలం వారి పార్టీ కోసమే పని చేశారని ఆరోపించారు. 3లక్షల జనాభా ఉన్న కరీంనగర్‌ను స్మార్ట్ సిటీ చేయడం కష్టమని కేంద్ర పెద్దలు చెప్పినప్పటికీ పట్టుబట్టి అప్పటి పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వెంకయ్యనాయుడు దగ్గరకు వెళ్లి, స్మార్ట్ సిటీ పథకం కింద రూ.వెయ్యి కోట్లు మంజూరు చేయించానని గుర్తు చేశారు. హైదరాబాద్ నగరంతో పోటీ పడేలా కరీంనగర్‌ను అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపామన్నారు. ఐదేళ్లు ఎంపీగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధికి నయాపైసా నిధులు తేలేదని, కరీంనగర్‌కు మంజూరైన ట్రిపుల్ ఐటీ ఇతర రాష్ట్రాలకు తరలిపోయినా చేతులు ముడుచుకుని ఉన్నారని విమర్శించారు. పార్లమెంట్ పరిధిలో బండి సంజయ్ ఒక్క గుడికి కూడా నిధులు తేలేదన్నారు. కరీంనగర్ ఎంపీగా 2014 నుంచి 2019 వరకు రైల్వేలైన్ తీసుకురావడంతో పాటు, జాతీయ రహదారులను మంజూరు చేయించానని తెలిపారు. కరీంనగర్‌లో తిరుమల తిరుపతి దేవస్థానానికి రూ.25 కోట్ల నిధులు తీసుకువచ్చామన్నారు. ఈ సారి ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, కరీంనగర్‌లో అభివృద్ధి కొనసాగాలంటే వినోద్‌కుమార్ ఎంపీగా ఉండాలన్నారు. అప్పుడే కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. నగర అభివృద్ధిలో వినోద్‌కుమార్ పాత్ర ఎంతో ఉందన్నారు. ఇతర పార్టీలు చెప్పే అబద్ధాలను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్ ఐలేందర్‌యాదవ్, బండారి వేణు, నాయకులు గందె మహేశ్, ప్రభావతి, కలర్ సత్తన్న, బండ వేణు, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ముస్లింకు స్వీట్ తినిపిస్తూ శుభాకాంక్షలు చెబుతున్న వినోద్‌కుమార్

గొప్ప రాజ్యాంగంలో బతకడం గర్వంగా ఉంది

కొత్తపల్లి, ఏప్రిల్ 7 : భారతదేశం ఒక గొప్ప సెక్యూలర్ భావాలు ఉన్న దేశమని, ఇంత గొప్ప రాజ్యాంగంలో బతకడం తనకు గర్వంగా ఉందని కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. చింతకుంట గ్రామంలో ఆదివారం ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ముస్లింలకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. హిందూ, ముస్లింలు సోదరభావంతో ఉండి పండుగలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కరీంనగర్‌లో యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయించి విదేశాలకు వెళ్లినా అక్కడ ఉద్యోగాలు సాధించేలా వారిని తీర్చిదిద్దుతామన్నారు. ఇఫ్తార్ విందులో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎంపీపీ పిల్లి శ్రీలతామహేశ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు జమీలుద్దీన్, వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్, మైనార్టీ మండలాధ్యక్షుడు చాంద్ పాషా, మాజీ వార్డు సభ్యులు నజీమా, మైనారిటీ నాయకులు సలీం, అన్వర్, నఫీజా, సిద్దిక్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే సుస్థిరాభివృద్ధికి సూచిక

- మేయర్ వై సునీల్ రావు

వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న మేయర్ వై సునీల్‌రావు, డాక్టర్ బంగారు స్వామి

విద్యానగర్, ఏప్రిల్ 7: దేశ ప్రజల ఆరోగ్యమే సుస్థిరాభివృద్ధికి సూచిక అని నగర మేయర్ వై సునీల్ రావు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆదివారం రెనే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో అంబేద్కర్ స్టేడియంలో ఉచిత వైద్య శిబిరం, ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ముందుగా హృదయాకార బెలూన్స్‌ను గాల్లోకి విడుదల చేస్తూ వైద్య శిబిరాన్ని నగర మేయర్ సునీల్ రావు ప్రారంభించగా, ఫ్లాష్ మాబ్‌ను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ జీవనశైలిపై ఆధారపడి ఉంటుందన్నారు. కరీంనగర్‌లో అంతర్జాతీయ స్థాయి ఆధునిక వైద్య సదుపాయాలు కల్పించిన డాక్టర్ బంగారి స్వామి వృత్తి నిబద్ధతను ప్రశంసించారు. డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ, ఉచిత ప్రజారోగ్యం ప్రభుత్వాల నినాదం కావాలన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సమన్వయ కర్త, శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యుడు లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, క్రమశిక్షణ కలిగిన జీవన విధానం, ఆహార అలవాట్లు, శారీరక వ్యాయామం, నిద్ర, సానుకూల ఆలోచనలు మన వ్యక్తిగత ఆరోగ్యానికి ఊతం ఇస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా 300 మందికి పైగా ఉచిత బీపీ, మధుమేహ పరీక్షలను నిర్వహించారు. ఆనంతరం డాక్టర్ నిఖిల్ లక్ష్మణ్ నేతృత్వంలో నిర్వహించిన ఫ్లాష్ మాబ్‌లో రెనే సిబ్బంది పాల్గొని చూపరుల ప్రశంసలు పొందారు. కార్యక్రమంలో రెనె హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రా చారి, గుండె వైద్య నిపుణుడు డాక్టర్ దినకర్, క్రిటికల్ కేర్ డాక్టర్ యోగేందర్, జనరల్ మేనేజర్ మేకల అరవింద్ రావు, ఒలింపిక్ అసోసియేషన్ బాధ్యులు జీ జనార్దన్ రెడ్డి, తుమ్మల రమేశ్ రెడ్డి, లయన్ ఎం మేదర్, లయన్ డాక్టర్ లక్ష్మీ రెడ్డి, లయన్ సురేందర్, అంబేద్కర్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు రమణా రెడ్డి, రవీందర్ రెడ్డి, రవీందర్, రెనే సిబ్బంది, మార్నింగ్ వాకర్స్ పాల్గొన్నారు.

రేపటి నుంచి సీతారామచంద్రస్వామి వసంత నవరాత్రోత్సవాలు

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 7 : జిల్లా కేంద్రంలోని గణేశ్ నగర్ కమాన్ రోడ్డులో గల హరిహరక్షేత్రం రామేశ్వరాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వసంత నవరాత్రోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభించనున్నట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా, క్రోధినామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా మంగళవారం గణపతి పూజా, పుణ్యాహవాచనం, మాతృకా, నంది, నవగ్రహారాధన, ప్రధాన దేవతా కలశస్థాపన, మహాపూజా అర్చన, విశేష హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాలను బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ ఆశీస్సులతో ఆలయ అర్చకుడు చౌడుభట్ల రఘురామశర్మ ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. ప్రతి రోజూ పూజా కార్యక్రమాలు ఉంటాయని, 17వ తేదీ బుధవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్యకల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక బోనాలు

మానకొండూర్, ఏప్రిల్ 7: తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బీ వినోద్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో యాదవ, రజక, మాల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమానికి వినోద్‌కుమార్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, రాష్ట్ర నాయకుడు గడ్డం నాగరాజు, జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, వివిధ కుల సంఘాల నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఓటరు చైతన్య కరపత్రాల పంపిణీ

జమ్మికుంట, ఏప్రిల్7: పట్టణంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముక్క అయిలయ్య ఆధ్వర్యంలో హెచ్ఆర్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు ఆదివారం ఓటరు చైతన్య కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13న జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో 'ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీకే ఓటేద్దాం' అనే నినాదంతో కరపత్రాలను రూపొందించారు. ఎన్నికలు పూర్తయ్యేంత వరకు హెచ్ఆర్ఎఫ్ ప్రచారం కొనసాగుతుందని తెలిపారు. ఇక్కడ అచ్యుత్‌కుమార్, కిరణ్, సదానందం, కుమార్ తదితరులున్నారు.

పేద ముస్లిం మహిళలకు చీరల వితరణ

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 7: రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అధ్యక్షుడు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ నివాసంలో సుమారు 100 మంది పేద ముస్లిం మహిళలు, యువతులకు చీరలు, పంజాబీ డ్రెస్సులు అందజేశారు. నిరుపేద ముస్లిం మహిళలు పండుగను గొప్పగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని చెప్పారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు అజీం, భాషుమియా, అలీమ్, గౌస్‌ఖాన్, మురాద్ హుస్సేన్, సల్మాన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

శంకరపట్నం, ఏప్రిల్ 7: కేశవపట్నం శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తగట్టు గ్రామానికి చెందిన అంబాల ఐలయ్య (45) అనే వ్యక్తి మృతిచెందాడు. స్థానికుల కథనం మేరకు వివరాలు.. అంబాల ఐలయ్య కేశవపట్నం శివారులోని ఓ రైస్ మిల్లులో వాచ్‌మన్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం ఉదయం రైస్ మిల్లు సమీపంలో ఉన్న మొలంగూర్ క్రాస్ రోడ్డు వైపు టీ తాగడానికి వెళ్లి నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారిపై నుంచి తిరిగి వస్తున్నాడు. అదే సమయంలో పావని ధర్మకాంట వద్ద మొలంగూర్ గ్రామానికి చెందిన సంతోష్ అనే వ్యక్తి మోపెడ్‌పై వస్తూ ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ఐలయ్యకు తీవ్ర గాయాలు కాగా, మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందాడు. ఘటనా స్థలానికి వెళ్లి పోలీసులు వివరాలు సేకరించారు. ఐలయ్య భార్య కూడా కొంత కాలం క్రితం అనారోగ్యంతో మృతి చెందింది.

'సంజీవని'లో వైద్య శిబిరం

జమ్మికుంట, ఏప్రిల్ 7: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సంజీవని మల్టీ సూపర్ స్పెషాలిటీ దవాఖానలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 500 మందికి రోగ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఉచిత మందులు అందించారు. అనంతరం దవాఖాన నిర్వాహకులు, వైద్యులు సురేశ్(ఆర్థో), సురేశ్(జనరల్ మెడిసిన్), కిశోర్‌కుమార్(చెస్ట్), ప్రణీత, అనిత మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఇక్కడ దవాఖాన మేనేజ్‌మెంట్ నిర్వాహకుడు కిరణ్‌కుమార్, సిబ్బంది, తదితరులున్నారు.

రేణికుంటలో ..

తిమ్మాపూర్ రూరల్, ఏప్రిల్ 7 : ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట గ్రామపంచాయతీ వద్ద మహాదేవ దీపిక హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 250 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. కార్యక్రమంలో డా. ఆర్ వెంకటేశ్వర్లు, డా.విజయ మోహన్ రెడ్డి, డా.రఘురాం, వైస్ ఎంపీపీ వీరారెడ్డి, కనపర్తి చంద్రశేఖర్, గొల్లపల్లి మల్లేశం, బోయిని సతీశ్, అశోక్, శ్రీనివాస్, వంశీ పాల్గొన్నారు.

'బీజేపీతో దేశానికి ప్రమాదం'

తెలంగాణచౌక్, ఏప్రిల్ 7: బీజేపీతో దేశానికి ప్రమాదమని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకటేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో ముకుందలాల్ మిశ్రా భవనంలో ఆదివారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పూలే జయంత్యుత్సవ నూతన కమిటీ

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 7: మహాత్మా జ్యోతీరావు పూలే జయంత్యుత్సవ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఉప్పు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా గందె రాధికాశ్రీనివాస్, చందుపట్ల జనార్దన్, సొల్లు బాబు, వేల్పుల రత్నం, సందేల వెంకన్న, ఎర్రబొజ్జు నారాయణ, ఉపాధ్యక్షులుగా రఘూచారి, సారయ్య, రాము, సునీత, శారద తదితర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆరోగ్యవంతమైన నిద్ర తప్పనిసరి

- మెడికవర్ వైద్యులు డాక్టర్ కిరణ్, డాక్టర్ రవిశంకర్
- ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

విద్యానగర్, ఏప్రిల్ 7: ప్రతి మనిషిలో 24 గంటలపాటు పనిచేసే గుండె, బ్రెయిన్ పనితీరు మెరుగుపడాలంటే ఆరోగ్యవంతమైన నిద్ర తప్పనిసరిగా ఉండాలని మెడికవర్ సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ కొండపాక కిరణ్, యూరాలజిస్టు డాక్టర్ రవిశంకర్ తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఎస్సారార్ కళాశాల మైదానంలో ఉచిత గుండె, కిడ్నీ, గైనకాలజీ, న్యూరో, ఎముకల సాధారణ వ్యాధుల వైద్య శిబిరంతో పాటు హెల్త్ టాక్ నిర్వహించారు. ఈ శిబిరాన్ని కార్పొరేటర్ బండ సుమారమణారెడ్డి ప్రారంభించారు. ఉచిత వైద్య మెగా శిబిరానికి విశేష స్పందన వచ్చింది. సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. గుండె పనితీరు మెరుగుపడాలంటే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతో పాటు మంచి నిద్ర శరీరానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. అలాగే వేసవి కాలంలో కిడ్నీలో రాళ్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని, నీళ్లు ఎక్కువగా తీసుకోకపోవడమే దీనికి కారణమన్నారు. పలువురు వాకర్స్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తెలిపారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ ఉపేందర్ రెడ్డి, డాక్టర్ రవిమల్లారెడ్డి, మార్కెటింగ్ హెడ్ కర్ణాకర్, హెచ్ ఆర్ మేనేజర్ ఈశ్వర్, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మెడికవర్ డాక్టర్ కిరణ్

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

నూతన కార్యవర్గాలు

వీణవంక, ఏప్రిల్ 7: చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990-91 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థుల పొదుపు సేవా సంఘం కార్యవర్గ ఎన్నికలు ఆదివారం జరిగాయి. సంఘం గౌరవాధ్యక్షుడిగా నల్ల సత్యనారాయణరెడ్డి, అధ్యక్షుడిగా గంజి రాజేందర్, ఉపాధ్యక్షుడిగా కోటగిరి నగేశ్, ప్రధాన కార్యదర్శిగా ఎలవేన సమ్మయ్య, కార్యదర్శిగా దరిపెల్లి సారయ్య, కోశాధికారిగా కొమరవెల్లి గోపీనాథ్‌తో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా తాటిపెల్లి లక్ష్మి, శ్రీలత, సంపత్, ఇమామొద్దీన్, కోట భాస్కర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పొదుపు సేవా సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. 1990-91 పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

టీఎంఆర్ఎస్‌యూ ..

విద్యానగర్, ఏప్రిల్ 7: తెలంగాణ మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్(టీఎంఆర్ఎస్‌యూ) సర్వసభ్య సమావేశం ఆదివారం భగత్ నగర్‌లోని సంఘ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా ఏ రమేశ్, ఎం అంజయ్య, ఉపాధ్యక్షులుగా జేఎల్ నరసింహారెడ్డి, కే శ్రవణ్ కుమార్, సహాయ కార్యదర్శులుగా కే సంపత్ రెడ్డి, పీ నరేందర్, కోశాధికారిగా కే వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు చీకోటి శ్రీధర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ నాగేశ్వర్‌రావు హాజరుకాగా, రాష్ట్ర కార్యదర్శులు జీ విద్యాసాగర్, ఏ సదానందాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండా శ్రీనివాస్, లోకేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్ఎంపీల సంఘం ..

ఆర్ఎంపీల అసోసియేషన్ మండల కార్యవర్గ సభ్యులు

శంకరపట్నం, ఏప్రిల్ 7: మండల కేంద్రంలో ఆర్ఎంపీల అసోసియేషన్ మండల కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మూడోసారి ఎరడపల్లి గ్రామానికి చెందిన గుడిపాటి సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గాజుల జయరాం, కోశాధికారిగా గుండేటి సమ్మయ్య ఎన్నికయ్యారు. అసోసియేషన్ జిల్లా జోనల్ అధ్యక్షుడు దొంతుల మనోహర్, జిల్లా అధ్యక్షుడు కాసం రవీందర్‌రెడ్డి, ప్రతినిధులు కంకణాల ప్రభాకర్‌రెడ్డి, మాధవుని నరసింహరాజు, యాదగిరి సంపత్, ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

భాగ్యనగర్ రెడ్డి సంక్షేమ సంఘం..

తెలంగాణచౌక్, ఏప్రిల్ 7: నగరంలోని భాగ్యనగర్ రెడ్డి సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికయ్యారు. కార్యదర్శిగా సరోత్తంరెడ్డి, ఉపాధ్యక్షుడిగా మోహన్‌రెడ్డి, కోశాధికారిగా నారాయణరెడ్డితో పాటు ఎనిమిది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన